క్లుప్తంగా

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



చిట్యాల: మండలంలోని కాల్వపల్లి మానేరు వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను భూపాలపల్లి ఆర్డీఓ మంగీలాల్ పట్టుకున్నారు. మండలంలోని గిద్దెముత్తారం గ్రామానికి చెందిన మోరే శంకర్ మానేరు వాగునుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా అటుగా వెళ్తున్న ఆర్డీఓ మంగీలాల్ గిద్దెముత్తారం శివారులో ఇసుక ట్రాక్టర్‌ను ఆపి అతని వద్ద పత్రాలు తనిఖీ చేశారు. అనుమతి పత్రాలు లభించలేదు. దీంతో ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



ములుగు రూరల్: ప్రశాంత వాతావరణంలో ప్రజలు పండుగలను జరుపుకోవాలని సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం మండలంలోని జంగాలపల్లి, కాశిందేవిపేట గ్రామాల్లో గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. మొహర్రం పండుగను ప్రజలు కలిసి మెలసి జరుపుకోవాలని అన్నారు. గొడవలను ప్రేరేపించే విధంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కోతుల బెడద కట్టడికి చర్యలు



మంగపేట: మండలంలోని కమలాపురంలో కోతుల బెడదను కట్టడి చేసేందుకు గ్రామస్తులు నడుం బిగించారు. గ్రామంలో గత కొంత కాలంగా కోతులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కోతుల బెడదను అరికట్టాలని గ్రామ పంచాయతీ అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోక పోవడంతో గ్రామస్తులందరూ ఒక కమిటీని ఎన్నుకున్నారు. కోతులను సంబంధించి దూరప్రాంత అడవిలో వదిలి పెట్టేందుకు నిర్ణయించుకున్నారు. కోతులను పట్టే వారిని రప్పించేందుకు అయ్యే ఖర్చులను గ్రామంలోని కుటుంబాలు, వ్యాపారుల నుంచి కమిటీ ఆధ్వర్యంలో చందాలను సేకరిస్తున్నారు.

'చెట్టును తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం'

మంగపేట: మండలంలోని బోరునర్సాపురం బస్‌షెల్టర్ సమీపంలో మర్రి చెట్టు విద్యుత్‌లైన్ మీద పడటంతో మూడు స్తంభాలు విరిగిపోయాయి. దీంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ట్రాన్స్‌కో అధికారులు మరో లైన్ ద్వారా కరెంటును పునరుద్ధరించారు. చెట్టును తొలగించడంలో పంచాయతీ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పడిపోయిన భారీ చెట్టును తొలగించి విరిగిపోయిన కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ లైన్‌ను పునరుద్ధరించే విదంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అట్రాసిటి కేసు నమోదు చేయాలి



ఏటూరునాగారం: ఎస్సీ, ఎస్టీలపై దాడి చేస్తే వెంటనే వారిపై అట్రాసిటి కేసు నమోదు చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ధరంసోత్ అనసూయ ఇంటిని కూల్చివేసిన స్థలాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. మండల కేంద్రంలోని వై జంక్షన్ దగ్గరలో గల లింగంపల్లి లక్ష్మీనారాయణకు చెందిన 26 గుంటల భూమిని ధరంసోత్ అనసూయ అనే గిరిజన మహిళకు విక్రయించాడని తెలిపారు. అదే స్థలంలో అనసూయ రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ రేకుల షెడ్డును లింగంపల్లి లక్ష్మీనారాయణ కూల్చివేశాడని తెలిపారు. పది రోజుల క్రితం సాయిబాబా దేవాలయానికి వెళ్లిన ధరంసోత్ అనసూయతో పాటు ఆమె కుమారుడు రఘుపై ప్రైవేట్ గుండాలతో దాడి చేయించాడని ఆరోపించారు. లక్ష్మీనారాయణపై వెంటనే పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్, జగ్‌రాం నాయక్, రఘు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి



కోటంచలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



నైన్‌పాకలో ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు

చిట్యాల: రెండున్నర సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద కోరారు. మంగళవారం మండలంలోని కైలాపూర్, శాంతినగర్ నైన్‌పాక గ్రామాలలో అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 20 వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ర్యాలీలు చేపట్టి అక్షరాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు. అనంతరం శాంతినగర్‌లో ఇద్దరు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ కవిత, రజిత, ప్రతిభ, సుభద్రదేవి, సుజాత, కరుణ, నైన్‌పాక పాఠశాలాల ప్రధానోధ్యాయులు ఊర్మిళ, పాముకుంట్ల తిరుపతయ్య, అయా కోమల, తుల్లులు, పిల్లలు హాజరైనారు.

మల్హర్: రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరస్వతి అన్నారు. మండలంలోని మల్లారం, చిన్నతూండ్ల గ్రామాల్లో అమ్మమాట–అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈసీసీఈ కరిక్యులా ప్రకారం ప్రీస్కూల్ ఆట, పాటల ద్వారా నేర్పిస్తామన్నారు. పిల్లల శారీకకంగా, మానసికంగా అభివృద్ధి తోడ్పడే విధంగా విద్యను అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో అంగన్‌వాడీ కేంద్రాలల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మల్లారం పంచాయతీ కార్యాదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, అంగన్‌వాడీ టీచర్లు రుద్రమదేవి, కాంతమ్మ, పద్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.



కాటారంలో..

కాటారం: మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం అమ్మమాట–అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు, మహిళలు కలిసి గ్రామంలో ర్యాలీ చేపట్టారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పథకాలు, ప్రాముఖ్యత గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కమలాదేవి, అన్నపూర్ణ, రోజా, దివ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటపాటలతో కూడిన విద్య

రేగొండ: చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకమని, వారికి ఆటపాటలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యమని ఐసీడీఎస్ రేగొండ, కొడవటంచ సూపర్‌వైజర్లు సంధ్య, సుజాత తెలిపారు. మంగళవారం రేగొండ, కొడవటంచ సెక్టార్ పరిధిలోని కోటంచ, దుంపిల్లపల్లి గ్రామాలలో అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలను బలోపేతం చేసేందుకు కేంద్రాలకు రెండున్నరేళ్లు దాటిన పిల్లలను విధిగా తల్లిదండ్రులు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమూల్య, అంగన్‌వాడీ టీచర్లు కల్పన, లలిత, భాగ్యలక్ష్మీ, రమాదేవి ఏఎన్ఎమ్ లత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు బీరప్ప బోనాల జాతర



మాట్లాడుతున్న కురుమ సంఘం నాయకులు

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని నేడు (బుధవారం)తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బీరప్ప బోనాల జాతర నిర్వహించడం జరుగుతుందని కురుమ కుల సంఘం పెద్దలు పిక్కల సారయ్య, బీరప్ప గుడి పూజారి కోరె సుధాకర్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలోని కురుమలు జాతరలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కురుమ సంఘం నాయకులు కంచు రాజేందర్ కురుమ, కంకల మధు, కెంచు లక్ష్మణ్, అమ్మ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసకావొద్దు



మాట్లాడుతున్న పస్రా ఎస్సై కమలాకర్

గోవిందరావుపేట: గంజాయి, మాదక ద్రవ్యాలకు, డ్రగ్స్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు అని పస్రా ఎస్సై కమలాకర్ పేర్కొన్నారు. పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సీ కాలనీలో యువతకు గంజాయి మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ.. యువత చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని అన్నారు.

మురుగు నీరు వెళ్లేదెలా?

వాజేడు: మండల కేంద్రంలోని శివాలయం వీధిలో నివాసల మధ్య మురుగు నీరు చేరింది. ఆ నీరు బయటకు వెళ్లే మార్గం లేక పోవడంతో అక్కడ ఉన్న స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దోమల ఉధృతి పెరిగితే జ్వరాల బారిన పడతామేమోనని భయపడుతున్నారు. మురుగు నీరు బయటకు వెళ్లేలా అధికారులు చర్యలను తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



నివాసాల మధ్య నిలిచిన మురుగు

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రామారావు

పలిమెల: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూనెం రామారావు అన్నారు. పంకెన ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని లెంకలగడ్డలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు దగ్గు, జలుబు, జ్వరం, ఇతర వ్యాధులతో బాధపడే వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామారావు మాట్లాడుతూ.. దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వారంలో కనీసం రెండు రోజులు డ్రై డే పాటించాలని తెలిపారు. మలేరియా, డెంగీ జ్వరాల బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఈఓ మురళీధర్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం శ్రీలత, ఆశ నిర్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లోకి చేర్చాలి



కాళేశ్వరం: సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కాళేశ్వరం/కాటారం/మల్హర్: ముదిరాజ్‌లను బీసీ'ఏ'లోకి చేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి పల్లెబోయిన అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మహదేవపూర్, కాటారం, తాడిచర్లలో ముదిరాజ్ నాయకులు తహసీల్దార్ కార్యాలయాని ర్యాలీగా వెళ్లి తహసీల్దార్లు ప్రహ్లాద్ రాథోడ్, నాగరాజు, రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ నాయకులతో కలిసి అశోక్ మాట్లాడారు, అభయాస్తంలో పేర్కొన్న హామీ ప్రకారం ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి పునరుద్ధరణ చేయడంతో పాటు ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీకి రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. చెరువు, కుంటల మత్స్య సంపదపై ముదిరాజ్, తెనుగ, ముత్తరాశి, బెస్త, గంగపుత్ర, గూండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండేలా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్‌కు వెంటనే ఎన్నికలు జరపాలని, 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు ఆసరా పెన్షన్, రాజకీయ ప్రాధాన్యం పెంచాలని పేర్కొన్నారు. కాళేశ్వరంలో ముదిరాజ్ సంఘం నాయకులు గడ్డం స్వామి, సదయ్య, రాజమౌళి, గడ్డం దుర్గయ్య, తిరుపతి, జాడి గట్టయ్య, జోడు శ్రీనివాస్, రమేశ్, రేగుల భాస్కర్, కాటారంలో మండల అధ్యక్షుడు ఓలపు రాజబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, జిల్లా ఉపాధ్యక్షుడు జోడు శ్రీనివాస్, కిష్టస్వామి, అధికార ప్రతినిధి నాయిని శ్రీనివాస్, రమేశ్, జోడు సత్యం, ఓలపు శ్రీనివాస్, సిరిసిల్ల నరేశ్, అట్టెం రాజు, తాడిచర్లలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిళి, పాణి, శ్రీను, తిరుపతి, చంద్రయ్య, పర్వాతాలు, సదానందం, రాజు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో ప్రజలకు భద్రత



మాట్లాడుతున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

ఎస్ఎస్‌తాడ్వాయి: గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు భద్రత కలుగుతుందని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం సమీపంలోని కామారం (పీటీ) గ్రామపంచాయతీలో గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వలన కలిగే భద్రత ప్రయోజనాలపై వివరించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామంలో ఎద్దైనా ఘటనలు, అసాంఘిక కార్యక్రమాలను, దొంగతనాలను సులువుగా గుర్తింవచ్చన్నారు. కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించడం పోలీసుల కర్తవ్యమని, కెమెరాల ఏర్పాటు బాధ్యత గ్రామస్తులు ఎన్నుకున్న కమిటీదే అన్నారు. గ్రామంలోని ప్రతి ఒకరు భాగస్వాములు కావడంతోపాటు విరాళాలను కూడా సేకరించాలన్నారు. గ్రామస్తులందరూ కూడా ముందుకు వచ్చి విరాళాల సేకరణ ప్రక్రియను ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడారం జాతర మాజీ చైర్మన్ రేగ నర్సయ్య, ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీసులమంటూ బెదిరింపులు

● రూ.10వేలు, 2 సెల్‌ఫోన్‌ల అపహరణ

నడికూడ: పోలీసులమని బెదిరించి రూ.10వేలు, రెండు సెల్‌ఫోన్‌లను అపహరించారు. ఈ ఘటన మండలంలోని రామకృష్ణపూర్- కంఠాత్మకూర్ గ్రామాల మధ్య సోమవారం రాత్రి చోటు చేసుకుంది. దామెర పోలీసుల కథనం ప్రకారం.. భూపాలపల్లికి చెందిన దుండ్ర అనిల్ స్నేహితులతో కారులో హైదరాబాద్‌కు వెళ్లి వస్తున్నాడు. రామకృష్ణపూర్ గ్రామశివారులో గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు రోడ్డు పక్కన కారు నిలిపి, అనిల్ కారును ఆపారు. తాము పోలీసులమంటూ బెదిరించారు. వారివద్ద ఉన్న రూ.10వేలు, 2సెల్‌ఫోన్‌లను లాక్కొన్నారు. కారులోని వారిని బయటకు లాగారు. ఆ కారుతోపాటు నిందితుల కారును వేగంగా కంఠాత్మకూర్ నుంచి హనుమకొండకు వెళ్లే రోడ్డు ఉన్న బారికేడ్లను ఢీకొట్టారు. స్థానికులు వారిని కాపాడే ప్రయత్నం చేయగా చోరీ చేసిన కారును అక్కడే వదిలేసి వారి కారులో పారిపోయారు. కొంతసేపటి తరువాత అక్కడికి చేరుకున్న అనిల్ డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై కొంక అశోక్ సంఘటనస్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై మంగళవారం తెలిపారు.

19న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సు



మాట్లాడుతున్న కొమురయ్య

భూపాలపల్లి రూరల్: యాదగిరిగుట్టలో ఈనెల 19న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొమురయ్య మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. కావున ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును జిల్లాలోని మాదిగల ఉపకులాల వారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మేకల రమేశ్ మాదిగను ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇంజంపెల్లి ప్రవీణ్ మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శి కాంపెల్లి రాజు, పారనంది సమ్మయ్య, జిల్లా సీనియర్ నాయకులు అవునూరి సల్మాన్, ఎర్రవెల్లి రవి, కాంపెల్లి భద్రయ్య, మధుకర్, హరీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఆదివాసీ నవ నిర్మాణ సేన ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కొమురం భీమ్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమై తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైటాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోర్సా నర్సింహమూర్తి మాట్లాడుతూ.. పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు. రామచంద్రాపురం గ్రామ సమీపంలోని 50 ఎకరాల గ్రామ కంటం భూమిని రెవెన్యూ అధికారులు ఎటువంటి నిబంధనలు పాటించకుండా అటవీ శాఖకు ఎలా బదలాయిస్తారని ఆరోపించారు. పెసా గ్రామసభ నిర్వహించి మెజారిటీ సభ్యులు ఆమోదం తోనే బదలింపు జరగాలని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, పూనెం ప్రతాప్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంజా మహేష్, మడకం రవి, లక్ష్మణ్‌రావు, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు

నియామకం

మల్హర్: మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన బండ రాజ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజుకుమార్ మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి, బీసీ రిజర్వేషన్ల పెంపునకు, మున్నూరు కాపుల రాజ్యాధికారం కోసం చైతన్యం తీసుకురావడాని తన కృషి చేస్తానని పేర్కొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్



పోలీసుల అదుపులో గంజాయి విక్రేతలు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని చొక్కాల గ్రామసమీపంలో గంజాయి విక్రయిస్తున్న ఇరువురిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశం సీఐ బండారి కుమార్ వివరాలు వెల్లడించారు. చొక్కాల సమీపంలోని పాలెం ప్రాజెక్టు వైపు వెళ్లే వారికి ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. అయితే వారు అనుమానస్పదంగా పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారని, అయితే వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం వారిని విచారించగా సెంట్రింగ్ మేస్త్రీలుగా పనిచేసే లక్ష్మణ్, నరేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం గాంధీనగర్‌కు చెందిన వారని చెప్పారు. వారి వద్ద నుంచి రూ.1.26 లక్షల విలువ చేసే దాదాపు ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ సందర్భంగా సీఐ కుమార్ మాట్లాడుతూ యువత చెడు వ్యవసనాలకు బానిస కావొద్దని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాలు సరఫరా చేసిన తాగిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సై తిరుపతి రావు తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

వెంకటాపురం(కె): పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ అన్నారు. మంగళవారం పండల పరిధిలోని చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల, ఎస్టీ బాలుర వసతి గృహాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లాలకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాకాలం సీజన్‌లో వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

పదవీ విరమణ ఆత్మీయ సమ్మేళనం

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 4న పదవీ కాలం ముగిసిన ఎంపీటీసీలకు మంగళవారం పదవీ విరమణ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి విజయ్ చంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో వేరు వేరు పార్టీల నుంచి ఎంపీటీసీలుగా గెలుపు పొందినప్పటికీ ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా మండల పరిషత్‌కు వచ్చి సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న సహాయనిధి సభ్యులు

కన్నాయిగూడెం: మండలంలోని గుర్రేవులకు చెందిన షేక్.హషీన కడుపునొప్పితో హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. దాతల నుంచి ఆర్థిక సాయం చేయాలని కోరారు. విషయం తెలుకున్న ముప్పనపల్లి సహాయ నిధి గ్రూపు సభ్యులు మంగళవారం హషీన కుటుంబ సభ్యులకు రూ.13,500ల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయనిధి సభ్యులు విజయ్, కిరన్, రాజు తదితరులు పాల్గొన్నారు.